ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 3 జూన్ 2026
www.prajajyothinews.com
పేజీలు :10

# కె టి ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ సింగ్

కరీంనగర్ టౌన్, జూన్ 2( ప్రజాజ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల భారత రాష్ట్ర సమితి పార్టీ అధిష్టానం నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ మెంబర్షిప్ ఇన్‌చార్జిగా సర్దార్ రవీందర్ సింగ్ గారిని నియమించిన నేపథ్యంలో బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ గారికి పుష్పగుచ్ఛం అందజేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.






# తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

## - మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి
## - ధాన్యం కొనుగోళ్లలో రికార్డు
## - కొత్త రేషన్ కార్డులు -
## - సన్న బియ్యం పంపిణీ
## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- కరీంనగర్ బ్యూరో, జూన్ 2 (ప్రజాజ్యోతి )

12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఎదుగుతోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళ వారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుక నికరీంనగర్ లోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించి పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం



# సీపీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ వేడుకలు



కరీంనగర్ క్రైం,జూన్ 02,ప్రజాజ్యోతి:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు.అలాగే కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సీపీఓ) వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమ ణ జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు ఉన్నతాధి కారులు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ

# అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులు జిల్లాకు గర్వకారణం

## ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
## ...యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు
## ..మరింత మంది యువతులు సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలి

పెద్దపల్లి ప్రతినిధి, జూన్-02 ప్రజా జ్యోతి; పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివెరి శ్రీజ, చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



# సీపీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ వేడుకలు



కరీంనగర్ క్రైం,జూన్ 02,ప్రజాజ్యోతి:కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. అలాగే కమిషనరేట్ పరిపాలన కార్యాలయం (సీపీఓ) వద్ద అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ కమిషనర్‌తో పాటు ఉన్నతాధికారులు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్న పోలీస్ అధికారులు,శాంతిభద్రతల పరిరక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. వేడుకల్లో పలువురు పోలీసు ఉన్నతాధికారులు,ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు,మినిస్టీరియల్ విభాగం అధికారులు,ఆర్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలోతెలంగాణఅవతరణ దినోత్సవవేడుకలు



**వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగాయి తెలంగాణ చౌక్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అమరవీరులకు నివాళులు అర్పించి జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ మాట్లాడుచు తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణను కాపాడబోయేది కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి పూర్తి చేసి ఉద్యమకారుల అమరవీరుల ఆశయాలను తుంగలో తొక్కి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసి టిఆర్ఎస్ పార్టీ దోసక తిని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి పెట్టగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకవైపు అప్పులు తీర్చుతూ ఒకవైపు అభివృద్ధి పథంలో నడిపిస్తూ తెలంగాణను ప్రజల అమరుల కుటుంబాలను గౌరవించుకుంటూ న్యాయబద్ధంగా పరిపాలన చేయుచున్నారు ఈ కార్యక్రమంలో రూరల్ కాంగ్రెస్ నాయకులు వకుల బరణం శ్రీనివాస్ గోవర్ధన్ రెడ్డి బండ శ్రీనివాస్ జైపాల్ రెడ్డి వంగపల్లి మల్లేశం ఎడపల్లి అనిల్ జగదీష్ అరీనందన్ రెడ్డి ఎల్లా గౌడ్.రాజు కైలాసం భూమిరెడ్డి మల్లేశం. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించిన చైర్మన్ పుల్కం రాజు**

**- సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాకారం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**- పజా పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు..**

**వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు**





వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం స్వీకరించారు. అనంతరం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. సకల జనుల ఆకాంక్షలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీదేనని కొనియాడారు. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, ప్రతి ఏటా ఎంతో వైభవంగా ఉత్సవాలు జరుపుకుంటోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఉద్యమకారులకు నిజమైన గుర్తింపు, గౌరవం దక్కాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రజాకర్షక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సస్యశ్యామలం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ?ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా జా తీయ జెండాఆవిష్కరించిన బీ జే పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్



**వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి**వేములవాడ పట్టణం లో మంగళవారం రోజున తెలంగాణ చౌక్ లో తెలంగాణ ఆవతరణ దినోత్స వం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ జాతీయ పతాకము ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నీకానికి శుభాకాంక్షలు తెలుపు తు సబ్బండా వర్గాలు ఒక్కటై కొట్లాడి తెచ్చుకొన్న తెలంగాణ రాజ్యఅధికారం బడుగు బలహీన వర్గాల దగ్గర కాకుండా వేరే వారి చేతిలోకి పోయి ఎటు కాకుండా పోయింది అన్నారు 1200 వందల అమరుల బలిదా నం మీద ఏర్పడ్డా తెలంగాణ రా ష్ట్రము నాల్గున్నార కోట్ల తెలం గాణ ప్రజల ఆకాంక్ష, బలహీన వర్గాలు అధికారం సాధించే వర కు ఉద్యమ స్ఫూర్తితో అమరుల ఆశయలు సాధించే వరకు మన బొందిలోప్రాణం ఉన్నంత వరకు పోరాటం చేద్దాం అన్నారు ఈ కార్యక్రమం లో బిజెపి సీని యర్ నాయకులు మాజీ సెస్, డైరెక్టర్,అల్లాడిరమేష్,మాజీ ఎం పిపి,బండవ ఎల్లేశం,లింగంపల్లి శం కర్,ఏరెడ్డి రాజిరెడ్డి, వాసం మల్లే శం, బిల్ల కృష్ణ, సార్ల చారి, ఈర్లప ల్లిహరీష్ ,సుంకరినరేం దర్,పడిగల,నరేష్,ప్రమోద్,తదితరులుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

**- బియ్యం భస్తతో పాటు వెయ్యి నగదు.**



**కొనరావుపేట, జూన్. 02(ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు శనిగరం పరశురాములు, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుం బానికి సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి 25 కిలోల బియ్యం వెయ్యి రూపా యలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా. వారు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు తమకు సహా యం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి కిరణ్ గౌడ్, మొకనపెల్లి బాలరాజు,జాగిరి ఆనందం,రేగుల పద్మ, పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల బలిదానాలు, పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఖమ్మం గణేష్ వస్తాది కృష్ణ, దైత కుమార్, విద్యాసాగర్, కార్యాలయ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన శాఖ అధికారిగా గడ్డం శ్యాంప్రసాద్ బాధ్యతల స్వీకరణ



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 2 ప్రజాజ్యోతి:**పెద్దపల్లి జిల్లా ఉద్యాన శాఖ (హార్టికల్చర్) అధికారిగా గడ్డం శ్యాంప్రసాద్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ుముందు జిల్లాలో ఉద్యాన శాఖ అధికారిగా విధులు నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి బదిలీపై కరీం నగర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారిగా వెళ్లగా, ఆయన స్థానంలో గడ్డం శ్యాంప్రసాద్ నియమితులయ్యారు.జిల్లా కార్యాలయంలో జరిగిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో శాఖ అధికారులు, సిబ్బంది శ్యాంప్రసాద్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టి జిల్లాలో ఉద్యానవన రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, రైతులు సంప్రదాయ పంటలతో పాటు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారిస్తే అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మామిడి, జామ, దానిమ్మ, బత్తాయి తదితర పండ్ల తోటల విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని జిల్లాలో మరింత పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకంగా మారేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహక పథకాల ప్రయోజనాలు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన రైతులకు చేరవేయడం, ఆధునిక సాగు విధానాలపై రైతులకు శిక్షణలు అందించడం, సూక్ష్మ నీటిపారుదల విధానాల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.జిల్లాలో ఉద్యానవన రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి లక్ష్యంగా అన్ని వర్గాల సహకారంతో ముందుకు సాగుతామని గడ్డం శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ వేడుకలు



**ఇల్లంతకుంట జూన్ 2(ప్రజజ్యోతి)** తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలం. ఎందరో యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వరాష్ట్రమే తెలంగాణ అని, . ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల బి జె పి అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ తెలిపారు. బిజెపి ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బస్టాండ్ ఆవరణ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి మాట్లాడారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1997 లోనే కాకినాడ తీర్మానంలో "ఒక ఓటు – రెండు రాష్ట్రాలు" అని ప్రకటించి, తెలంగాణ డిమాండ్‌కు జాతీయ స్థాయిలో పూర్తి రాజకీయ మద్దతునిచ్చిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. నాడు పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ గారు "చిన్నమ్మ"గా తెలంగాణ బిల్లు పాస్ కావడానికి పోషించిన పాత్రను ఈ గడ్డ ఎన్నటికీ మరవదన్నారు. . నాడు బీజేపీ అండగా నిలబడకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బిల్లును ఆమోదించేదే కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కొందరి కుటుంబ స్వార్థం కోసం కాదు, అమరవీరుల ఆశయాల కోసం. 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో సాగిన ఉద్యమంలో యువత, విద్యార్థులు ప్రాణాలు అర్పించారు కానీ, గత12 ఏళ్లలో ఆ ఆశయాలు ఎంతవరకు నెరవేరాయో ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగ నిరాశ, పేదరికం, అవినీతి వల్ల తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తోందన్నారు.జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. తెలంగాణను నిజమైన "బంగారు తెలంగాణ"గా మార్చడం, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం, యువతకు ఉపాధి కల్పించడమే బీజేపీ ధ్యేయం అని తెలిపారు.అమరవీరుల ఆశయాలు నెరవేరాలన్నా, తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య పాలన రావాలన్నా అది కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, రొండ్ల మధుసూదన్ రెడ్డి, నాగసముద్రాల సంతోష్ మండల ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్, కరికె నవీన్ కుమార్, మండల కార్యదర్శి లొంకోజ్ చంద్రం, బొల్లం రామ్ సాగర్, మండల కోశాధికారి పిల్లి గోపాల్, మండల కార్య వర్గ సభ్యులు ఒరం భార్గవ్ రెడ్డి, పయ్యావుల బాలయ్య, నాం ుని శ్రీనివాస్, నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్ కూనబోయిన కార్తీక్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనారు

## కలెక్టర్‌కు కవిత జ్ఞాపిక అందజేసిన రచయిత సదానందం గౌడ్

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 2 ప్రజా జ్యోతి;** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన ప్రైవేట్ లెక్చరర్, రచయిత తాళ్లపల్లి సదానందం గౌడ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు తన రచనను జ్ఞాపికగా అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నేపథ్యంలో రూపొందించిన "నా తెలంగాణ నేల సుభిక్షంగా ఉండాలి ఎల్లవేళ" అనే కవితా జ్ఞాపికను కలెక్టర్‌కు అందజేసి రాష్ట్ర అభివృద్ధి, ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల తన భావాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తెలంగాణ కీర్తి, ప్రకృతి వైభవం, సంస్కృతి సంప్రదాయాలపై కవితలు రచిస్తూ సాహిత్య సేవ అందిస్తున్న సదానందం గౌడ్‌ను కలెక్టర్ అభినందించారు.గతంలో సదానందం గౌడ్ రచించిన అనేక కవితలు ఎ.పి.జె. అబ్దుల్ కలాం తో పాటు పలువురు ముఖ్యమంత్రులు, ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల ప్రశంసలను పొందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కూనారం గ్రామ సర్పంచ్ మంథని రాజయ్య, ఉప సర్పంచ్ బోడకుంట తిర ుపతి, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సదానందం గౌడ్‌ను అభినందిస్తూ ఆయన సాహిత్య సేవలను కొనియాడారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**గంభీరావుపేట జూన్ 2 (ప్రజా జ్యోతి);** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా మంగళవారం గంభీరావుపేట మండలంలో నీ తాసిల్దార్ కార్యాలయంలో మారుతి రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ లో ఎంపీడీవో రాజేందర్, మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ మల్లు గారి పద్మ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, వివిధ పార్టీ కార్యాలయంలో బిజెపి అధ్యక్షులు కోడె రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాపగారి వెంకటస్వామి గౌడ్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



# ఘనంగా టీఆర్ఎస్ జెండా పండుగ

--టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ --

ఉద్యమకారులకు ఘన సన్మానం

పెద్దపల్లి ప్రతినిధి, జూన్2 ప్రజా జ్యోతి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దకాల్వల గ్రామ బస్టాండ్ వద్ద మంగళవారం తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలలో పాల్గొన్న సుమారు 50 మంది ఉద్యమకారులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సలేంద్ర కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో కష్టనష్టాలు భరించి, జైలు శిక్షలు అనుభవించి, తమ జీవితాలను పణంగా పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులకు తగిన గుర్తింపు, సంక్షేమ పథకాలు అందకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా ఉద్యమకారుల సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఆ



హామీల అమలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉద్యమకారులకు 250 గజాల భూమి, పెన్షన్ మంజూరు చేసి వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌చార్జ్ హారికరావు, మంథని ఇన్‌చార్జ్ బొల్లం భూమేష్, బొంగోని శంకరయ్య గౌడ్, సిహెచ్ హనుమాన్లు, కలువల మహేష్, దేవానంది లక్ష్మయ్య, గడ్డం నరసింగం, కలువల తిరుపతి, కలువల రవీందర్, కొమ్ము మల్లేశం, ఊరడి లక్ష్మయ్య, బి. మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- రెపరెపలాడిన మువ్వన్నెల పతాకాలు.. దేశభక్తితో మారుమోగిన సుల్తానాబాద్



సుల్తానాబాద్, జూన్ 2: (ప్రజా జ్యోతి) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సుల్తానాబాద్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, సహకార సంఘాలు, గ్రామపంచాయతీల వద్ద జాతీయ పతాకాలు రెపరెపలాడగా, దేశభక్తి గీతాలతో పరిసరాలు మారుమోగాయి. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ పొన్నమనేని రంజిత్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్ తిప్పరాజు రమేష్ జెండాను ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.డి. బషీరుద్దీన్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిఫ్ కోర్టులో ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి భవాని, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమాదేవి, గర్రెపల్లి పీహెచ్‌సీలో డాక్టర్ ఉదయ్, ఎంఈఓ కార్యాలయంలో ఆరెపల్లి రాజయ్య జెండా వందనం నిర్వహించారు. మండలంలోని చిన్నకల్వల, సుద్దాల, కనుకుల, గర్రెపల్లి గ్రామాల్లో సింగిల్ విండో చైర్మన్లు దేవరనేని మోహన్‌రావు, గడ్డం మహిపాల్‌రెడ్డి, కోట వీణ రాజమల్లారెడ్డి, జూపల్లి సందీప్‌రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం కనకయ్య, గర్రెపల్లిలో సర్పంచ్ వీరగోని రమేష్‌గౌడ్, రేగడిమద్దికుంటలో సర్పంచ్ బోయిని లావణ్య-శ్రీనివాస్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వివిధ సంఘాలు, యూనియన్ల ఆధ్వర్యంలోనూ ఆవిర్భావ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు వేడుకల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, సబ్‌రిజిస్ట్రార్ బాకం ఓం ప్రకాశ్ యాదవ్, ఆర్ఐలు సమ్మయ్య, మహేశ్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులు జిల్లాకు గర్వకారణం

..జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

...యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు

..మరింత మంది యువతులు సైన్యంలో చేరేందుకు ముందుకు రావాలి



పెద్దపల్లి ప్రతినిధి, జూన్-02 ప్రజా జ్యోతి: పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివెరి శ్రీజ, చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, దేశ సేవ కోసం భారత సైన్యం, భారత వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని అన్నారు. యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఇద్దరు యువతులు అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం వంటి రక్షణ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు, యువశక్తి ప్రోగ్రామ్ నిర్వాహకులకు, శిక్షణ అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి

# పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావదినోత్సవం వేడుకలు.

వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి వేములవాడ పట్టణం లో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మొదటగా పార్టీ ఆఫీసులో ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా జెండా ఎగరవేసుకొని తదుపరి 12 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 12 జాతీయ జెండాలను భీమేశ్వర రిసార్ట్స్ వద్ద బిజెపి కౌన్సిలర్స్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ వందల మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను ఇప్పటివరకు స్వార్థపరుల చేతికి పగ్గాలు ఇవ్వడం జరిగింది రానున్న ఎన్నికలలో దేశం కోసం ధర్మం కోసం పాటుపడే బిజెపి నీ ఆదరించి తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు శ్రీ నరేంద్ర మోదీ సారథ్యం సుష్మా స్వరాజ్ పోరాటం మరువలేనిది అన్నారు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కొరకు బిజెపి పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అందరికి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాష్ట్ర ఓబి మోర్చా కార్యదర్శి సంటి మహేష్ మల్లేశం కృష్ణస్వామి, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ వైభవ్ బాలరాజ్ బండ మల్లేశం కౌన్సిలర్స్ మైలారం



శ్రీనివాస్,, నాయకులు పిన్నింటి హనుమన్లు వివేక్ రెడ్డి బిల్లా కృష్ణ బోనాల శివ మామిండ్ల లక్ష్మిరాజశ్ మల్లేశం యాదవ్ దూలేబషా కట్కం శ్రీనివాస్ నామాల శేఖర్ సగ్గు రాహుల్ పోతారం సాయి లాలా శేఖర్ నేరేళ్ల సాయి, కిరణ్ యశ్వంత్ పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

## – మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి
## – ధాన్యం కొనుగోళ్లలో రికార్డు
## – కొత్త రేషన్ కార్డులు –
## – సన్న బియ్యం పంపిణీ
## – మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

– కరీంనగర్ బ్యూరో, జూన్ 2 (ప్రజాజ్యోతి ) 12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఎదుగుతోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకునికరీంనగర్ లోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించి పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం అడ్లూరి మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కింద 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి, 2,913 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించినట్లు తెలిపారు. మెగా జాబ్ మేళా ద్వారా 292 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు.

**– మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి**

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా జిల్లాలో 7.39 కోట్ల ప్రయాణాలకు రూ.334 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల సిలిండర్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

**– గృహజ్యోతి పథకంతో జీరో విద్యుత్ బిల్లులు**

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అందజేస్తున్నామని, 1.73 లక్షల కుటుంబాలు రూ.153 కోట్ల లబ్ధి పొందాయని తెలిపారు.

రైతు భరోసాతో రైతులకు అండరైతుభరోసా పథకం ద్వారా 1.93 లక్షల మంది రైతులకు రూ.143.35 కోట్ల ఆర్థిక సహాయం



అందించామని పేర్కొన్నారు. రైతు బీమా కింద 267 కుటుంబాలకు రూ.13.35 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు.

**– ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగవంతమైన పురోగతి**

జిల్లాలో 10,114 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, 7,076 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, 2,081 మంది గృహప్రవేశం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు.

**– ధాన్యం కొనుగోళ్లలో రికార్డు**

రబీ సీజన్‌లో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.554 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కూడా కొనుగోలు చేశామని చెప్పారు.

**కొత్త రేషన్ కార్డులు -- సన్న బియ్యం పంపిణీ**

జిల్లాలో 45,920 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 96,775 మందిని కొత్తగా చేర్చినట్లు తెలిపారు. ప్రతి నెల 3.20 లక్షల కుటుంబాలకు 6,021 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు.

**మహిళా సంఘాలకు కోట్ల రూపాయల రుణాలు**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.164 కోట్లకు పైగా బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. గ్రామీణ మహిళా సంఘాలకు కూడా రూ.3 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు.జిల్లాలో ఎస్ఎస్సీ పరీక్షల్లో 98.57 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 58 ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.2,535 మంది ఎస్సీ విద్యార్థులకు వసతి గృహాల్లో ప్రవేశం కల్పించామని, 29,240 మంది బీసీ విద్యార్థులకు రూ.74.43 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించినట్లు తెలిపారు.

**– ఆరోగ్యశ్రీ ద్వారా 52 వేల మందికి చికిత్స**

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో 52,116 మందికి ఉచిత వైద్య సేవలు అందించగా, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.139 కోట్లు వ్యయం చేసినట్లు వెల్లడించారు.










**అంగన్‌వాడీ సేవలు -- గర్భిణీలు, చిన్నారులకు పోషకాహారం**

777 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 7,579 మంది గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనం, 46,069 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు.అందరి సహకారంతో అభివృద్ధిజిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, ప్రజలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

– అంబరాన్నంటిన తెలంగాణ సంబరాలు.



కొనరావుపేట, జూన్. 02(ప్రజా జ్యోతి) కోన రావుపేట మండలం ధర్మారం గ్రామపం చా యతీ కా ర్యాలయం వద్ద సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ సాధించుకున్నమని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సైదాపూర్, జూన్ 2. (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సైదాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన జెండాకు వందనం సమర్పించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన త్యాగధనులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్ద కాలపు పోరాటం, ఎందరో అమరవీరుల త్యాగఫలంతోనే మనకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో



అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని. మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని. మండల ప్రగతికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్, కొత్త తిరుపతి రెడ్డి , ఎంపీడీవో యాదగిరి, ఎంఈఓ, ఏపీఎం , ఆర్ ఐ వినోద్ ,జిపిఓ కుమారస్వామి, లీల మేడం,పిసి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## బీజేపీఅర్బన్ మండల అధ్య క్షుడు బుర్ర శేఖర్, గౌడ్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు

వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి వేములవాడ అర్బన్ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాజ ఆవిష్కరించడం జరిగింది ఎందరో అమరవీరుల బలిదానాల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఆనాడు పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగింది అని వారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జింక అనిల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు ఏ రెడ్డి రాజిరెడ్డి సురువు వెంకట్, పల్లెబోయిన అంజన్న యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు



సంతోష్ యాదవ్ నాయకులు కోలనూరి సంజీవరెడ్డి రెడ్డవేని రాజు పోచంపల్లి భాను తుమ్మల రాజవ్వ పల్లె బోయిన శేఖర్ పేరంగణి మల్లేశం కంసాని రాము ఎడ్ల హరీష్ మర్రిపెద్ది వికాస్ గౌడుగు మహేష్ మామిళ్ల రాములు సైర్ నాథ్ చింతకుంట నరసయ్య వంగా అనిల్ తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు



ఇల్లంతకుంట జూన్ 2(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు తహసీల్దార్ సురేష్ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఆర్ ఐ లు సీనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబంది పాల్గొనారు

# ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

– తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి



మానకొండూర్, జూన్ 2( ప్రజాజ్యోతి )ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జెండాను ఘనంగా ఆవిష్కరించారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగల రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు, మేధావులు, తెలంగాణవాదుల సుదీర్ఘ పోరాటం, 1200 మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమకారులు జెండా పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొంటూ, అమరవీరులు కలలుగన్న తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలంటే అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు మేలు చేసే అంశాలను చేర్చడం కొంత ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేకే కమిటీ కాలయాపన చేయకుండా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉద్యమకారుల మనోభావాలను గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గరిక కోటేశ్వర్, గాజుల శ్రీనివాస్ గౌడ్, గోశెట్టి సంజీవ్, గడ్డం సంపత్, బూడిద వినోద్ కుమార్, కోనమల్ల మల్లేశం, కోమల సత్యశంకర్, మొగిలి, బొంతల సంపత్, హుడి బాబా, భూమేష్, కన్నబోయిన రవి, మహిళా ఉపాధ్యక్షురాలు మేకల మాధవి, ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు కారుపాకల లత, ఘర్షకుర్తి ఉమారాణి, మహదేవుని భార్గవి, భాగ్యలక్ష్మి, బాలామణి, వనజ, శారద, సుజాత రెడ్డి, సత్య, గౌరీ, విజయ, కవిత, దేవేందర్ రెడ్డి, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన ఆకుల నరసన్న



కొత్తపల్లి, జూన్ 2( ప్రజాజ్యోతి ) కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని చింతకుంట, ఆరెపల్లి, కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పురోగతి, మిగిలి ఉన్న పనులు, లబ్ధిదారులకు ఇండ్ల పంపిణీకి సంబంధించిన అంశాలపై వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చింతకుంట, ఆరెపల్లి, బద్దిపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఇప్ప శ్రీనివాసరెడ్డి



చొప్పదండి, జూన్ 2( ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం కోనేరుపల్లె గ్రామంలో జరుగుతున్న వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి కళ్యాణ మహోత్సవానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు గుర్రం రాజేందర్ రెడ్డి, ,పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, వల్లాల కృష్ణహరి, ఎడవెల్లి జనార్దన్, ఎన్నం మనోహర్, నెరువట్ల మల్లేశం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా



బోయినిపల్లి,జూన్ 2( ప్రజా జ్యోతి) బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కత్తెరపాక కొండయ్య మాట్లాడు తూ..తెలంగాణ రాష్ట్రం అనేది కేసీఆర్ గారి నాయకత్వంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న ప్రదమైన స్వప్నం అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ఒదుకు అందరం కృషి చేయాలనిఅన్నారుఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కరీంనగర్ బ్యూరో, జూన్ 2 (ప్రజాజ్యోతి ) స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేసారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్ర, గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా॥ ఇ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్,శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు ఎండపల్లి పరశురామ్



బోయినిపల్లి.జూన్ 2 (ప్రజా జ్యోతి) బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ జాతీయ జెండాను ఆవిష్కరించి బోయినిపల్లి మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, సుస్థిర ప్రగతి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నట్లే, తెలంగాణ కూడా ప్రజా కేంద్రిత పాలనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువత ఉపాధి అవకాశాలు మరియు గ్రామీణాభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. చివరగా బోయిని పల్లి మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. తెలంగాణ తల్లి ఆశయాలు సాకారం కావాలి..లిఅమరవీరుల త్యాగాలు చిరస్మరణీయంగా నిలవాలి.ప్రతి ఇంటా సంతోషం, ప్రతి కుటుంబంలో అభివృద్ధి వెల్లివిరియాలిఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి, సీనియర్ నాయకులు గుడి రవీందర్ రెడ్డి, స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ , బూరుగుపల్లి సర్పంచ్ శ్రీమతి పెంచాల సౌమ్య మహేష్, మండల ప్రధాన కార్యదర్శి మెరుపుల గంగాధర్ గౌడ్ , రాజేంద్ర ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల బాలయ్య ,అన్నిమల్ల మోహన్ బాబు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, మండల కార్యదర్శి పెంచాల మహేష్, సీనియర్ నాయ కులు స్వామి కుమార్, శేఖర్, ఆవుల లక్ష్మణ్ , సారంపల్లి రాజు, కళ్యాణం అనిల్, సావన్ పెల్లి అనిల్, ఆంజనేయులు, మస్కు విజయేందర్ రెడ్డి, రామానుజం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల ఆకాంక్షల ఫలితం

**– డా. నరేందర్ రెడ్డి**
**– అల్ఫోర్స్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**



కరీంనగర్ టౌన్.జూన్ 2 (ప్రజాజ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని, రాష్ట్ర ఆవిర్భావంతో ప్రజలకు వనరులు మరింత అందుబాటులోకి వచ్చాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అండ్ కాలేజెస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. నరేందర్ రెడ్డి, ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరులు, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా 2014లో ఆవిర్భవించిందన్నారు. దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి, తన వనరులతో తన అభివృద్ధిని సాధించే దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతం వివక్షకు గురైనప్పటికీ, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పలు ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అన్ని రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కాళోజీ నారాయణరావు, దాశరథి, సురవరం ప్రతాపరెడ్డి, చాకలి ఐలమ్మ, కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాధ్యమైందని గుర్తు చేశారు. వారి ఆదర్శాలను యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ప్రణాళికలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నామని పేర్కొన్న ఆయన, తెలంగాణ ఉద్యమ సమయంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల పాత్ర కూడా మరువలేనిదని తెలిపారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు తెలంగాణ గేయాలను ఆలపించి రాష్ట్ర పట్ల బాధ్యత, ఆప్యాయతను చాటారు. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డీసీసీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ బ్యూరో.జూన్ 2 (ప్రజాజ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. మేడిపల్లి సత్యం, 2004 ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. అనేక రాజకీయ అడ్డంకులు, వ్యతిరేకతలను ఎదురొన్నప్పటికీ సోనియా గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం సోనియా గాంధీ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, తెలంగాణ ప్రజల తరపున ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చారిత్రాత్మకమైందని, ఇదే కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య, ఉప్పుల అంజని ప్రసాద్, పులి ఆంజనేయులు గౌడ్, మడుపు మోహన్, పత్తి మధుకర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వెన్నం రజిత రెడ్డి, గంట శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, మాలోతు మహాలక్ష్మి, షబానా, ఆవారు లత, మీసా రమాదేవి, బండి శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ.

కోనరావుపేట.జూన్.02(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో తహసిల్దార్ వరలక్ష్మి, జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్, ఆర్ ఐ సిబ్బంది పాల్గొన్నారు.



# సామాజిక తెలంగాణ దిశగా పాలక ప్రభుత్వం పనిచేయాలి.

**– రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర మరువలేనిది.**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.**

కరీంనగర్ కలెక్టరేట్,జూన్ 2 (ప్రజాజ్యోతి ) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో సిపిఐ పాత్ర మరువలేనిదని,ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేరలేదని,ఈ పాలక ప్రభుత్వమైనా సామాజిక తెలంగాణ దిశగా, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పరిపాలన సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గణేష్ నగర్ లో గల సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పంజాల శ్రీనివాస్ ఎగురవేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించిన సిపిఐ జాతీయ సమితి తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని ఆనాటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేసిందని, ఒకే పార్టీ ఒకే నినాదంతో దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ కట్టుబడి ఉందని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై అనేక ఉద్యమాలు, పోరు బాటలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, శ్రీకృష్ణ కమిటీ కి గాని, ఇతర కమిటీలకు గాని తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన పార్టీ సిపిఐ అని అన్నారు. నీళ్లు,నిధులు,నియామకాలు అనే నినాదంతో రాష్ట్ర కోసం జరిగిన పోరాటంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఒక అడుగు ముందుండి రాష్ట్రం కోసం పోరాటం నిర్వహిస్తే అందులో సిపిఐ కూడా ఏమాత్రం తగ్గకుండా పోరాటాల్లో భాగస్వామ్యం అయ్యిందని, మిలియన్ మార్చ్, ధూం ధాశీ, సాగర హారం లాంటి అనేక కీలక కార్యక్రమాల్లో సిపిఐ ప్రత్యక్షంగా పాల్గొన్నదని గుర్తు చేశారు. 2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ఆవిర్భవించిన అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని, ఉద్యమ నాయకుడు కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా



పనిచేసి ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందడం మూలంగా గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూమిలేని నిరుపేదలకు భూములు ఇవ్వాలని,అర్హులైన పేదలకు, పెన్షన్లు,ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,ప్రధానంగా ఉద్యమ సమయంలో అనేక కేసుల పాలు జైల పాలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీలను అమలు పరచడంలో వివక్షత చూపుతోందని, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేయడానికి పూనుకుంటు ందని, రాష్ట్రాల హక్కులను హరిస్తు వివక్షత చూపడం సరైనది కాదని, ఇదే విధమైన పరిపాలన సాగిస్తే తెలంగాణలో బిజెపికి పుట్టగతులు ఉండవని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ,కొట్టె అంజలి,బూడిద సదాశివ,నాయకులు బాకం ఆంజనేయులు,గామినేని సత్యం,చెంచల మురళి,నగునూరి రమేష్,కసిబోజుల సంతోష్ చారి,నర్సింహులు,నిఖిల్ సాయి,సాంబయ్య,అశోక్,రామన్న తదితరులు పాల్గొన్నారు.

# 4 నుండి గ్రామ, వార్డు సభల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**– జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




కరీంనగర్ బ్యూరో, జూన్ 2( ప్రజాజ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 4 నుండి జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో సభల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. 4, 6, 8, 10వ తేదీల్లో సభలను నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న పర్యావరణ కార్యక్రమాలకు అదనంగా ఈ సభలు ఉంటాయని తెలిపారు.ముఖ్యంగా పంట మార్పిడి విధానం, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే నష్టాలు, నానో యూరియా వినియోగం, మొక్కల పెంపకం, తాగునీటి పరిరక్షణ, వర్షం వర్షం నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలు, పురోగతి తెలియజేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఈ గ్రామ సభలను విజయవంతం చేయాలని సూచించారు.

## బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ టౌన్, జూన్ 2( ప్రజాజ్యోతి )తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కరీంనగర్ లో ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతకుంటలోని జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ నినాదాలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో బి.ఆర్.ఎస్ పోరాటాన్ని అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణలో మళ్లీ ఆంధ్ర ఆధిపత్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.

# మంగళ్లపల్లి ని కోనరావుపేట నుండి వేములవాడ మండలానికి మార్చండి

**– ఆవిర్భావ దినోత్సవం రోజున మండల మార్పు కోసం గ్రామస్తుడి నిరసన...**

కోనరావుపేట, జూన్.2(ప్రజా జ్యోతి)తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సమయంలో ఒక వినూత్న నిరసన చోటుచేసుకుంది. కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల జీవరత్నం అనే వ్యక్తి, తమ గ్రామాన్ని వేములవాడ మండలంలో కలపాలనే ప్రధాన డిమాండ్‌తో నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మంగళపల్లి గ్రామం కోనరావుపేట మండలంలో ఉంది. అయితే, తమ గ్రామం నుండి




మండల కేంద్రమైన కోనరావుపేటకు వెళ్లాలం టే సుమారు 17 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని, సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జీవరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, తమ గ్రామానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలోనే వేములవాడ పట్టణం అందుబాటులో ఉందని, పరిపాలనా సౌలభ్యం కోసం తమ గ్రామాన్ని వేములవాడ మండ లంలో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తమ గ్రామాన్ని వేములవాడలో కలిపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆవిర్భావ దినోత్సవం రోజున ఫ్లెక్సీ పట్టుకుని ఆయన చేసిన నిరసన ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

కొనరావుపేట, జూన్.2(ప్రజా జ్యోతి) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కోన రావుపేట మండలం పల్లిమక్త గ్రామ ంలో ఘనంగా నిర్వహించారు.



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామ పంచాయతీ ల వద్ద జాతీయ పథకాలు రెపరెపలాడగా దేశభక్తి గీతాలతో పరిసరాలు మారు మ్రోగాయి. స్థానిక గ్రామపంచాయతీ లో సర్పంచ్ జిన్న అనుష , జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబలను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

కొనరావుపేట, జూన్ .2(ప్రజా జ్యోతి)కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన లోకుర్తి నిశాంత్ ,కమల ,వడ దెబ్బతో మృతి చెందిన షేక్ హైదర్ కుటుంబ సభ్యులను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అతని వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,మండల అధ్యక్షులు మానుక సత్యం,సర్పంచ్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ లు నాయకులు ఉన్నారు.



## త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధి చేయడం మన బాధ్యత

### సర్పంచ్ ఎలుక అంజనేయులు



**తిమ్మాపూర్ జూన్ 2 ( ప్రజా జ్యోతి ):**-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రేణికుంట గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు, సర్పంచ్ మాట్లాడుతూ ఆత్మగౌరవానికి ప్రతీక, స్వపరిపాలనకు నాంది, ప్రజల సంకల్పానికి విజయమని తెలంగాణ కోసం పోరాడి అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,మాజీ సర్పంచ్ కోరేపు లింగారెడ్డి ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య బావండ్ల ప్రవీణ్, పోతుగంటి అనిల్ కనపర్తి చంద్రశేఖర్, కుంభం అశోక్, బోయిని సతీష్,మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ మాజీ కోప్షన్ సభ్యులు బీరం మహేశ్వరీ,పాలకేంద్రం చైర్మన్ తమ్మనవేణి శ్రీనివాస్,గ్రామ పెద్దలు కోరేపు అంజిరెడ్డి గోనెల భూమయ్య గొల్లపెల్లి మల్లేశం, బావండ్ల రాజయ్య బోయిని వీరయ్య గోలి సంపత్ రెడ్డి, ల్యాగల అనిల్,గోనెల రాజు, పోతుగంటి సంపత్,చెవుల తిరుపతి,అంజయ్య,కోడి అజయ్, ఎలుక రవి,వేములవాడ చంద్రమౌళి,సి ఏ శ్రీధర్,శ్రీలత,ఎలుగు వేణు, జెల్ల సాయికృష్ణ పాఠశాల ఉపాధ్యాయులు మహిళలు యువకులు గ్రామపంచాయితీ సెక్రటరీ శ్రీధర్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా



**ఇల్లందకుంట జూన్ 2 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటి పల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మూడేళ్ల క ు మారస్వామి జాతీయ జె ఒడాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఎన్నో ఏళ్ల ఉద్యమాలు, త్యాగాలు, ఆకాంక్షలు, అమరవీరుల బలిదానాల ఫలితమని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకా రులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు చేసిన త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యువ నాయకులు, మహిళా నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ బిజెపితోనే సాధ్యం

**- బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్**



**తిమ్మాపూర్ జూన్ 2( ప్రజాజ్యోతి ) :-** తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలం,ఎందరో యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వరాష్ట్రమే తెలంగాణ అని,ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ తెలిపారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహాత్మా నగర్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేసి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1997లోనే కాకినాడ తీర్మానంలో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని ప్రకటించి, తెలంగాణ డిమాండ్‌కు జాతీయ స్థాయిలో పూర్తి రాజకీయ మద్దతునిచ్చిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తోందన్నారు. తెలంగాణను నిజమైన బంగారు తెలంగాణగా మార్చడం, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం, యువతకు ఉపాధి కల్పించడమే బీజేపీ ధ్యేయం అని తెలిపారు. అమరవీరుల ఆశయాలు నెరవేరాలన్నా, తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య పాలన రావాలన్నా అది కేవలం బీజేపీతోనే సాధ్యమన ్నారు. కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లుఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ,జిల్లా కార్యవర్గ సభ్యులుబూట్ల శ్రీనివాస,గొట్టిముక్కల తిరపత్ రెడ్డి, ఓదెలుయదవ్,హనుమండ్ల రాజరెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి,చిందం అంజి జె.అనిల్,ప్రేం చందు,డి.అజయ్, కొత్తూరి శ్రీనివాస్, వినయ్,కాసాడి సంపత్ బుడిద అక్షయ్, చిందం నరసయ్య,అనంత రెడ్డి,మృత్యుంజయం , చిందం మల్లయ్య , బొంతల రాణి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం

**- రాష్ట్ర అవతరణ వేడుకల్లో డాక్టర్ కవ్వంపల్లి**



**తిమ్మాపూర్ జూన్ 2 ( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూరిదాయకమని పేర్కొన్నారు. అమరుల త్యాగాలు మరువలేనివనా ్నరు. తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆ కృషి ఫలితంగానే పలు రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర పురోగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్,ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్,గోపు మల్లారెడ్డి,కంది అశోక్ రెడ్డి, తమ్మనవేణి రమేశ్ , చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్తతిరుపతిరెడ్డి, పోతుగంటి శ్రీనివాస్,ఐతం మహేశ్,వడ్లూరి స్వామి,చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో కొత్త జీవితానికి శ్రీకారం

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**- సిరికొండలో ఎనిమిది ఇళ్ల ప్రారంభం**



**ఇల్లంతకుంట జూన్ 2(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం (సెల్) చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సిరికొండ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఎనిమిది మంది లబ్ధిదారులు మంగళవారం సామూహిక గృహప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ఇళ్లను ప్రారంభించారు. లబ్ధిదారులు పయ్యావుల లక్ష్మీ, పయ్యావుల లచ్చవ్వ, తిప్పరవేణి లత, తిప్పరవేణి బాలక్ష్మి, కోల మహేశ్వరి, నీలం మౌనిక, ఉమ్మరవేణి లచ్చవ్వ, గొల్లపల్లి నరేష్‌లు తమ కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయబద్ధంగా నూతన గృహాల్లోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక భద్రతా కవచం లాంటిదని, పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీఓ శశికళ, తహసీల్దార్ సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, సర్పంచ్ గొడుగు విఠల్ పాల్గొన్నారు

## ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**ముత్తారం జూన్ 02 (ప్రజా జ్యోతి)**

మంగళవారం రోజు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఆవిష్కరించారు. మరియు పలు గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జెండా ఎగురవేసి జరుపుకున్నారు. మరియు ముత్తారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కార్యకర్తలతో కలిసి గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చంద్రమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చం రావు ఏఎంసీ డైరెక్టర్ అల్గాం నిర్మల పాపన్న మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచులు రాపల్లి రామన్న, తాటిపాముల వకులారాణి – శంకర్,తూటి రజిత--రఫీ, ముత్తారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కలవేన శ్రీనివాస్, వార్డు సభ్యులు కుక్కల చందు,మేదరి శేఖర్ ముత్తారం గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు జక్కుల రమేష్, కిసాన్ సేల్ అధ్యక్షుడు రాపల్లి సురేందర్, ముత్తరం గ్రామ సహాయ కోశాధికారి గుడి రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారం నారాయణరెడ్డి,గుడి కొండాల్ రెడ్డి,రాపెల్లి లింగయ్య,చల్ల శంకర్,చల్ల సది,మల్యాల బాలు,అల్లం దేవేందర్ రెడ్డి, కాల్వ దేవేందర్ రెడ్డి, ముదురుకోళ్ల నగేష్,డాక్టర్ విద్యాసాగర్,వెల్మరెడ్డి సంజీవరెడ్డి,మూడేడ్ల మధుకర్,కాట్ల రాజన్న, అమ్ము ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**బోయినిపల్లి,జూన్ 2 (ప్రజా జ్యోతి)** బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ మరియు వార్డు సభ్యులు,గ్రామ నాయకులు,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు..

**–జాతీయ జెండాను ఆవిష్కరించిన ముత్తారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్**



**ముత్తారం జూన్,02 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మండలంలోనీ పలు గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముత్తారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామంశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వం లేకుండా తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేది కాదని,రాష్ట్ర ఏర్పాటు అనంతరం పదేళ్ల కాలంలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి,ముత్తారం గ్రామం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,ఉపసర్పంచ్ అమ్ము రజిత–శ్రీనివాస్,వార్డు సభ్యులు పింగిలి మౌనిక–సురేందర్,చల్ల రాజేందర్,గుమ్మడి రమాదేవి–పెద్దలు,మొగిలి ప్రశాంత్,అనుము హేమలత–లక్ష్మణ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల రవి,ఆల్గం రాజయ్య,అమ్ము కుమార్,తాత తిరుపతి,ఇనుముల శ్రీనివాస్, పింగిలి యుగేందర్,తుండ్ల చందు,సిద్ధ శ్రీనివాస్, లక్కాకుల రాజేష్,కేతిరి మహేష్,అనుము చంద్రు,తాటికంటి వేణు,చింతల శ్రీనివాస్,సాంకే కుమార్‌తో పాటు పార్టీ నాయకులు ,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 2(ప్రజాజ్యోతి ):–** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దలి బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షలు నల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్,విశిష్ట అతిథిలుగా జోన్ ఇన్చార్జిలు కల్లెపల్లి రాజేందర్,పల్లె ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు...ఈ సందర్భంగా మాతంగి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో బీఎస్పీ చారిత్రక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పార్లమెంట్ లో చర్చకు వచ్చినప్పుడు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ కుమారి మాయావతి ఆదేశాల మేరకు, బీఎస్పీ కి చెందిన 39 మంది పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి మద్దతు ప్రకటించి, బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. ఉత్తరప్రదేశ్ లో దళితులు, బహుజనుల రాజకీయ సాధికారత కోసం బహెన్ జీ కృషి చేశారు చిన్న రాష్ట్రాలతోనే బహుజనలకు రాజ్య స్థాపనే బీఎస్పీ లక్ష్యం అని అన్నారు..జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరగనుంది. తెలంగాణ సాధన కోసం అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది అన్నారు డా. బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలవ ాల వేసి నివాళులర్పిచడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రవ ంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఏగోళ్ల వెంకన్న గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ కప్పల రవి కుమార్,కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లెందుల మహేష్,చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షులు కంపెల్లి రాజు,కార్యదర్శి కుమ్మరి సంపత్, మానకొండూర్ నాయకులు కుమ్మరి సంపత్,కనకం రఘు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ నగరపాలక సంస్థ లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.**



**కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 2(ప్రజాజ్యోతి ):–**కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యాలయ ప్రాంగణంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు ముక్తకంఠంతో జాతీయ గీతంతో పాటు, తెలంగాణ అధికారిక గీతాన్ని ఆలాపిస్తూ త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల త్యాగాలు, సుధీర్ఘ పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో స్వరాష్ట్రంలో ప్రభుత్వాల పరిపాలన ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. నాటి నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమై అభివృద్దే ద్యేయంగా ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తూ... వస్తున్నాయని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలు... అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెల్లేందుకు పాలకవర్గం అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవ వారోత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఎంతో మంది అమరుల త్యాగాలు, పోరాటాల వల్లే తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో జరిగిన ఉద్యమ నేపథ్యాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే కరీంనగర్ నగంపాలక సంస్థ అభివృద్ధి చెందిందని అన్నారు. ఆనాడు నీళ్ళు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ కావాలనుకున్నామని... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా కరీంనగర్ నగరపాలక సంస్థ లో మా నూతన పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ఈ వేడుకలో కార్పోరేటర్లు బండ రమణ రెడ్డి, చొప్పరి జయశ్రీ, కో ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, బల్బీర్ సింగ్, డిప్యూటీ కమీషనర్ వేణు, ఖాదర్ మొహియుద్దీన్, ఎస్ ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, ఏసిపి వేణు, శ్రీధర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ అనుముల పోచయ్యకు. జిల్లా విద్యాధికారి జి. శారద. ఘన సన్మానం.



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మల్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్యకు. వేసవి కాలంలో ఏర్పాటుచేసిన.శిబిరాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం పట్ల. జిల్లా విద్యాధికారి జి. శారద. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో. ప్రశంస పత్రంతో. ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రిన్సిపాల్ పోచయ్య. వేసవి శిబిరానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి. ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న శ్రీలక్ష్మీ ప్రసన్నకు ఘన సన్మానం





**రామగిరి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన గద్దల శంకర్ కుమార్తె గద్దల శ్రీలక్ష్మీ ప్రసన్న ఇటీవల గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో ఉన్న రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ లీగల్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ (బీఏ ఆనర్స్) కోర్సులో ప్రతిభ కనబర్చి, ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బంగారు పతకం అందుకోవడంతో మంథని డివిజన్ దళిత బంధు కమిటీ ఆధ్వర్య ంలో ఆమెకు ఘన పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భ గా కమిటీ నాయకులు మాట్లాడుతూ, సామాజిక వివక్షలు ఇంకా కనిపిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యనే లక్ష్యంగా చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవడం దళిత సమాజానికి గర్వకారణమని పేర్కొ న్నారు. మట్టిలో మాణిక్యంలా ఎదిగి దళిత జాతికి గుర్తింపు తీసు కొచ్చిన శ్రీలక్ష్మీ ప్రసన్న విజయాన్ని అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత బంధు కమిటీ అధ్యక్షుడు ఊట్ల శ్రీను, రాష్ట్ర దళిత బంధు కార్యదర్శి మంతెన సమ్మన్న, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు పులి రామ న్నతో పాటు డివిజన్ నాయకులు మేకల వెంకటస్వామి, పుల్లూరి తిరుపతి, మడిపల్లి శంకర్, నల్లాల మల్లేష్ దంపతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు. బ్లౌజులు అందజేత. సర్పంచ్ పోచాల శైలజ సదానందం.

**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 2 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట గ్రామంలో ని. గ్రామపంచాయతీ సిబ్బందికి. డ్రెస్సులు బ్లౌజులను సర్పంచ్ పోచాల శైలజ సదానందం మంగళవారం రోజున అందజేశారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా జెండాను ఎగరవేశారు. అనంతరం తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. కార్యదర్శి వేముల ప్రవీణ్ కుమార్. ఉయ్యాల చంద్రయ్య. ఉయ్యాలరాయ సా భూ. బండ మల్లారెడ్డి. పులి రాజు. గొర్రె రమేష్ .సుమలత. ఉదయ్ కుమార్. ఉపాధ్యాయ బృందం. తదితరులు పాల్గొన్నారు

# ధర్మారం మండలానికి మరో నాలుగు ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరు



ధర్మారం,జూన్ 2(ప్రజాజ్యోతి న్యూస్): 2026--27 విద్యా సంవత్సరానికి గాను ధర్మారం మండలానికి మరో నాలుగు ప్రీ-ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) ప్రభాకర్ తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలు రాచపల్లి,ఖానంపల్లి,ధర్మారం, కటికనపల్లి పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ విభాగాలు మంజూరైనట్లు వెల్లడించారు.ఈ ప్రీ-ప్రైమరీ పాఠశాలలు సంబంధిత ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా నిర్వహించబడతాయని,ప్రతి పాఠశాలలో ఒక బోధకురాలు మరియు ఒక ఆయాను నియమించనున్నట్లు తెలిపారు. చిన్నారుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని బోధనాభ్యాసానికి అవసరమైన బోధనోపకరణాలు, ఆట వస్తువులు, ఫర్నిచర్, ఏకరూప దుస్తులు తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆనందదాయకమైన విద్యను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రీ-ప్రైమరీ విద్య ద్వారా పిల్లల్లో ప్రాథమిక నైపుణ్యాలు పెంపొందడంతో పాటు భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రీ-ప్రైమరీ విద్య ప్రాధాన్యంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి విద్యార్థుల చేరికలను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.అలాగే తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను అధిక సంఖ్యలో చేర్పించాలని ఎంఈఓ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# అమరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాదులు

– మంథని సహకార సంఘం పర్సన్ ఇంచార్జి చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని జూన్ 02 (ప్రజాజ్యోతి):** అమరవీరుల త్యాగాలే తెలంగాణా రాష్ట్ర నిర్మాణానికి పునాధులని మంథని సహకార సంఘం పర్సన్ ఇంచార్జి చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. తెలంగాణా అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సంఘం పర్సన్ ఇంచార్జి చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం పర్సన్ ఇంచార్జి చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ నేటితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయ్యాయని, 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశపు 29వ రాష్ట్రంగా అవతరించిందని, ఎన్నో త్యాగాలు, ఉద్యమాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన ఈ రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలను ప్రపంచానికి చాటిచెప్పే రాష్ట్రంగా ఎదుగుతోందని, వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, ఐటీ, మౌలిక వసతుల రంగాల్లో మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతూ, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం లక్ష్యాల సాధనకు ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ల నాయకత్వంలో ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి. కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్లి రమ, మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్లంకి వంశీధర్, మారుపాక నిహారిక, జంబోజు శ్రీమతి- సమ్మయ్య, లైశెట్టి రజిత, నాయకులు అజీమ్ ఖాన్, గోటికార్ కిషన్, గుడిసె గట్టయ్య, కుదుదుల కోటయ్య, రామడుగు మారుతీ, చొప్పకట్ల హనుమంతు, బెజ్జంకి డిగంబర్, గొల్లపల్లి శ్రీనివాస్, గట్టయ్య, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చామనపల్లి పాఠశాలకు ప్యూర్ వాటర్ ఫిల్టర్ అందజేత



**ధర్మారం,జూన్ 2 (ప్రజాజ్యోతి న్యూస్):** చామనపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు సంధినవేణి భూమయ్య, కొమురవ్వల జ్ఞాపకార్థంగా వారి కుమారులు సందినేని శంకర్, రవి, నరసింహ, మనోహర్, లక్ష్మణ్‌లు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు గంటకు 100 లీటర్ల సామర్థ్యం గల ప్యూర్ వాటర్ ఫిల్టర్‌ను బహుమతిగా అందజేశారు. మంగళవారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ధర్మారం మండల విద్యాధికారి ఎంఈఓ పోతు ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు తాగునీటి సదుపాయం కల్పించిన దాతలను అభినందించారు.సమాజ అభివృద్ధిలో దాతల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు మాట్లాడుతూ, నేటి కాలంలో స్వప్రచారం కోసం ఖర్చు చేసే వారికంటే గ్రామ పాఠశాలపై ప్రేమాభిమానాలతో విద్యార్థుల కు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సంకల్పించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన దాతలు ఆదర్శప్రాయులని కొనియాడారు.గ్రామ పంచాయతీ, పాఠశాల మరియు గ్రామ ప్రజల తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు రాపెల్లి శ్రీకాంత్, బెదుగం హారిక-అంజయ్య, నిట్టు లక్ష్మి-రాయలింగు, తిగుళ్ల రవళి-కిరణ్, దాసరి సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, నాయ కులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేలను కాపాడితేనే అధిక దిగుబడులు

### కొయ్యకళ్లకు నిప్పు పెడితే కఠిన చర్యలు
### కేత్ బచావో కార్యక్రమంలో ఏఓ జ్యోతి
### రైతులకు అవగాహన



**కొడిమ్యాల, జూన్ 2,(ప్రజాజ్యోతి):** నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటేనే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని కొడిమ్యాల,అప్పారావుపేట గ్రామాల్లో కేత్ బచావో (పంట పొలాల సంరక్షణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసారాన్ని దెబ్బతీసే చర్యలకు దూరంగా ఉండాలని రైతులకు సూచించారు.ముఖ్యంగా వరి కొయ్యకళ్లకు నిప్పు పెట్టడం



వల్ల నేలలోని పోషకాలు, సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గుతుందని వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అగ్నిప్రమాదాల ముప్పు కూడా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.27 ప్రకారం వరి కొయ్యకళ్లను దహనం చేసిన రైతులపై గ్రామ పంచాయతీల ద్వారా జరిమానాలు విధించే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మేం`కు గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి, అప్పారావ ుపేట సర్పంచ్ వినీల, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, ఏఈవోలు తేజస్విని, శ్రీలత, రాజేష్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం

### కొడిమ్యాలలో స్వచ్ఛ గ్రామం--సురక్షిత జలవాయు కార్యక్రమం

**కొడిమ్యాల, జూన్ 2,(ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధికి పరిశుభ్రతే పునాది అని సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్వచ్ఛ గ్రామం--సురక్షిత జలవాయు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు.గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉంటే వ్యాధులను నివారించడంతో పాటు ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యా




వరణ హిత అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వడంతో పా టు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు, ఈఓ రాధ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించిన మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్

**గొల్లపెల్లి జూన్ 02 (ప్రజాజ్యోతి)** గొల్లపెల్లి, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు జాతీయ పతాకం మరియు తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన అమరవీరులను స్మరించుకున్నారు చైర్మన్ బీమా సంతోష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొక్కుల జలందర్ సాడా సత్తన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు



## జానపద గాయకురాలు నాగవ్వ కు ఘన సన్మానం,
### -వెల్లువెత్తుతున్న అభినందనలు,




**ఎండపల్లి జూన్ 2 ప్రజా జ్యోతి,** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రముఖ జానపద గాయకురాలుకు అరుదైన గౌరవం లభించింది ,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన ప్రముఖ జానపద గాయకురాలు చుంచు నాగవ్వ పాడుతున్న జానపద పాటలు ప్రజల్లోకి దూసుకెళు తున్నాయి, ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి ప్రస్తుత సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు నాగవ్వ నీ ఘనంగా సన్మానించారు, కాగా పల్లె నుండి పట్నం వరకు తమ జానపద గాయకురాలిగా సత్కారాలు అందుకుంటున్న జానపద గాయకురాలు నాగవ్వకు, అటు గ్రామస్తులు, కళాకారులు ప్రజాప్రతినిధుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి

## అతి ఉత్సాహంతో బీఆర్ఎస్ గద్దెపై జాతీయ జెండా ఎగురవేత



**గొల్లపెల్లి జూన్ 02 (ప్రజాజ్యోతి)** గొల్లపెల్లి, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కొందరు నాయకులు అతి ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ గద్దెల పై జాతీయ జెండాను ఎగురవేయడం చర్చనీయాంశంగా మారింది అలాగే 2025లో ఒక్కసారి ఇలాగే బి ఆర్ ఎస్ పార్టీ గద్దేపై జాతీయ జెండాను ఆవిష్కరించారు ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు మరి యు నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించిన ప్రదేశాల్లో మా త్రమే ఎగురవేయాలని జాతీయ జెండా నియమావళి పేర్కొంట ుందని పలువురు అభిప్రాయపడ్డారు ఈ ఘటనపై స్థానికంగా భిన్నా భిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి జాతీయ జెండా గౌరవాన్ని కాపాడుతూ నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు సంబంధిత అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు

## మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కథలాపూర్, జూన్ 2(ప్రజాజ్యోతి):** కథలాపూర్‌లోని టీజీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఖాళీగా ఉన్న పలు పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిత ఓ ప్రకటనలో తెలిపారు. భర్తీ చేయనున్న పోస్టుల్లో పీజీటీ తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్ విభాగాల్లో ఒక్కో పోస్టు చొప్పున, అలాగే టీజీటీ హిందీ, మ్యాథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లీష్ విభాగాల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీఈడి అర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 3 నుంచి జూన్ 12 లోపు తమ దరఖాస్తులను పాఠశాలలో సమర్పించవచ్చని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు జూన్ 15న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం కథలాపూర్ టీజీ మోడల్ స్కూల్ కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ అనిత కోరారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



జగిత్యాల టౌన్, జూన్ 02 (ప్రజా జ్యోతి): రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను జగిత్యాల జిల్లా నూతన ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రికి ఎస్పీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్‌కు ఎస్పీ అశోక్ కుమార్ పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం జిల్లాలోని శాంతిభద్రతల పరిరక్షణ, ప్రస్తుత పరిస్థితులపై వారు కాసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం రోజులుగా రోడ్డుపై గుంత..

### - బైపాస్‌లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



రాయికల్, జూన్ 02 (ప్రజా జ్యోతి) రాయికల్ పట్టణంలోని బైపాస్ రోడ్డుపై తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనుల కోసం తవ్విన గుంత వారం రోజులుగా అలాగే ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైప్‌లైన్ లీకేజీని సరిచేయడానికి అధికారులు రోడ్డును తవ్వినప్పటికీ, ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. నిత్యం అధిక రద్దీ ఉండే ఈ బైపాస్ రోడ్డుపై గుంత కారణ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు పనులను పూర్తి చేసి రోడ్డును యథావిధిగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ఆలస్యం చేయకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**కథలాపూర్, జూన్ 2(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కథలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలు, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకంతో పాటు తెలంగాణ రాష్ట్ర పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను స్మరించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ నివాళులర్పించారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రదర్శనలు, మొక్కల నాటకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.
మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో అధికారులు ఎమ్మార్వో రమేష్ గౌడ్,ఎంపిడిఓ శంకర్, ఎస్ఐ రవికిరణ్, ఏఓ యోగిత, వైద్యాధికారులు సింధూజ, రచన, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### : జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల టౌన్, జూన్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి (కలెక్టర్) బి. సత్యప్రసాద్ కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం మరియు జిల్లా పరిషత్ (జెడ్పి) కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం, ఆయన జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకుని అక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం త్యాగాలు చేసిన అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణల అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ఏర్పాటు చేసిన అధికారిక వేడుకలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయుధ పోలీసు దళాల నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ ఆనర్) స్వీకరించారు. ఈ ఉత్సవాల్లో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజగౌడ్, ఆర్డీవో మధుసూదన్, జెడ్పి సీఈఓ గౌతమ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ పి. నరేష్ లతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద ప్రతిభావంతులకు అండగా తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి

### - త్రిబుల్ ఐటీ విద్యార్థులకు రూ . 30 వేల ఆర్థిక సహాయం



**రాయికల్, జూన్ 02 (ప్రజా జ్యోతి)**రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు నేతగిరి సంజన, రాజు దీపక్ త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించి ఉన్నత విద్యాభ్యాసానికి అడుగుపెట్టారు. వారి విద్యకు ఆర్థికంగా చేయూతనందించేందుకు అబుదాబిలోని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకొచ్చి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అసోసియేషన్ సభ్యులు సమకూర్చిన ఈ మొత్తాన్ని మంగళవారం పాత్రికేయుడు శ్రీకర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి సభ్యుల సేవాభావాన్ని అభినందిస్తూ, విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామ విద్యార్థుల భవిష్యత్తు కోసం సహకారం అందించడం ప్రశంసనీయమని కొనియాడార ు. విద్యార్థులు కూడా తమపై నమ్మకం ఉంచి సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, నాయకులు జక్కుల ప్రసాద్, మహేందర్ గౌడ్, అన్నవేని వేణు, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులకు నివాళి .. రాయికల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్, జూన్ 02 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడిన ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల బలిదానాలు, ఉద్యమకారుల పోరాట ఫలితంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాయికల్ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శులు కూనరపు భూమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, సింగని సతీష్, బుడగం శ్రీకాంత్, జోగ గంగరాజం, వాసం నరసయ్య, దాసరి సంతోష్, 5వ వార్డు కౌన్సిలర్ కూనరపు మానస, తుపారపు సురేష్, వేముల రాము, పల్లికొండ భీమలింగం, తిరుపతి నాయక్, రవికిరణ్, ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన

**కథలాపూర్, జూన్ 2(ప్రజాజ్యోతి):** మండలంలోని తకళ్లపెల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సింధూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో సాధారణతో పాటు రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై సూచనలు చేశారు. శిబిరంలో సర్పంచ్ రాజగంగారం, ఉపసర్పంచ్ గంగాధర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**భీమారం జూన్ 2 ప్రజాజ్యోతి** భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ తల్లికి నివాళులు అర్పించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గౌర వం, ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని కోరా రు.కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ



న్నారు. జై తెలంగాణ నినాదాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి ఈ కార్యక్రమం లో సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి సంజీవ్ బొమ్మేన ప్రశాంత్ కార్యకర్తలు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మేడిపల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మేడిపల్లి జూన్ 2 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి నివాళు లర్పించి, రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచ్ మకిలి దాస్, మాజీ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, ఆర్మూరి హరీష్, మోతే చారిబాబు, ఆర్మూరి వంశీ, ఎండీ అన్సర్, గంగాధరి, అనిల్, మెట్టు ప్రకాష్, మేడిపల్లి ప్రవీణ్, నీలం నవీన్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన నాయకత్వాన్ని కొనియాడుతూ, రాష్ట్ర ప్రగతి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాల కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## : జాతీయ జెండాను ఎగరేసిన మంత్రి అజారుద్దీన్

**జగిత్యాల టౌన్, జూన్ 02 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అమరులకు ఘన నివాళులు.. జిల్లా ప్రగతి సందేశంఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవానికి, సమగ్ర అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీల సామాజిక, ఆర్థికాభివృద్ధి, నాణ్యమైన వసతి విద్య, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం జగిత్యాల జిల్లా సాధించిన ప్రగతి నివేదికను, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి తన సందేశంలో వివరించారు. మత రాజకీయాలకు దూరంవేడుకల



అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ.. మతం పేరిట రాజకీయ లబ్ధి పొందాలని చూసే సంకుచిత రాజకీయాలకు తాను ఎల్లప్పుడూ దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. జట్టు స్ఫూర్తితో పనిచేస్తేనే సమాజంలో ఆశించిన మార్పు, అభివృద్ధి సాధ్యమవుతాయని, ఒక మాజీ క్రికెటర్‌గా తాను అదే భావజాలాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లాలో మైనారిటీ డిగ్రీ కళాశాల, ఈద్గా, ఉర్దూ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి, డీసీసీ అధ్యక్షుడు నందయ్య, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మాజీపేట మాల సంగం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక - అధ్యక్షుడిగా మ్యకల గంగాధర్ ఎంపిక

**రాయికల్, జూన్ 02 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం ధర్మాజీపే ట గ్రామంలో మాల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవ ంగా ఎన్నుక ున్నారు. గ్రామంలోని సభ్యుల సమక్షంలో జరిగిన సమా వేశంలో



అధ్యక్షుడిగా మ్యకల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా మ్యకల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా గోరువంతుల రాజేష్, మ్యకల రాజారెడ్డి, కో-ఆర్డినేటర్‌గా మ్యాకల గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యు లు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామంలోని మాల సంఘ సభ్యు ల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపా రు. సం ఘ బలోపేతంతో పాటు సామాజిక, విద్యా మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు అక్కవత్తుల అభికృష్ణ, కాయితి సంజీవ్, రఘు, సురేష్, మ్యకల శ్రీను, ఇంద్ర ప్రభాకర్, రాకేష్ తదిత రులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. గ్రామ ప్రజలు కూడా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## స్వచ్ఛ గ్రామం--సురక్షిత జలవాయువు కార్యక్రమం ప్రారంభం



**మేడిపల్లి, జూన్ 2 ప్రజాజ్యోతి** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాచారం గ్రామంలో సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ గ్రామం--సురక్షిత జలవాయువు" కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని కిరాణా దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించి, క్లాత్ బ్యాగులు, పేపర్ బ్యాగులు వినియోగించాలని సూచించారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించి తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు వివరించారు. గ్రామ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి మహేష్, కారోబార్ గంగారం, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# బయట నిద్ర.. బంగారం చోరీ

- కేసు నమోదు పోలీసులు
- అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

**కొడిమ్యాల, జూన్ 02,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఇంటి బయట నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు అపహరించారు. ఇంచార్జ్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బట్టు కనకవ్వ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం రాత్రి ఇంటి బయట నిద్రించింది. మంగళవారం తెల్లవారుజామున మెలకువ వచ్చి చూడగా మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు కనిపించలేదు. దుండగులు గొలుసును కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఎస్సై తెలిపారు. వేసవి కాలంలో ఇంటిబయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు మెడలో బంగారు ఆభరణాలు ధరించి బయట పడుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలు ఇంటి బయట కాకుండా ఇంట్లోనే



నిద్రించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు..

## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి



**మేడిపల్లి జూన్ 2 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడిపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు చేపూరి నాగరాజు, శ్రీపతి దామోదర్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్ బొంగోని రాజాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, మార్గం నర్సారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కిషన్ సెల్ అధ్యక్షుడు మామిడి రాజశేఖర్ రెడ్డి, ఎండీ యూసుఫ్, ఏఎంసీ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్, జూన్ 02 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయికల్ బస్ స్టాండ్ వద్ద వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజా ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని రాష్ట్ర ప్రగతికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య-శ్రీధర్, కౌన్సిలర్లు బత్తిని మహేశ్వరీ-నాగరాజు, తెరాస మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ కొయ్యడి మహిపాల్, మ్యాకల రమేష్, మహేష్ గౌడ్, జకిలేటి హరీష్ రావు, శ్రీరాముల సత్యనారాయణ, కన్నాక

## ప్రీ--ప్రైమరీ టీచర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కొడిమ్యాల, జూన్ 02,(ప్రజాజ్యోతి):** మండలంలోని కొడిమ్యాల, రామకిష్టాపూర్, సంద్రాలపల్లి, తిర్మలాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ--ప్రైమరీ విద్య ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రీ--ప్రైమరీ టీచర్లు, ఆయాల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చని పేర్కొన్నారు. ప్రీ--ప్రైమరీ టీచర్ పోస్టుకు ఇంటర్మీడియట్, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రీ--ప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారని, టీచర్ పోస్టుకు నెలకు రూ. 8 వేల, ఆయా పోస్టుకు రూ. 6 వేల వేతనం చెల్లిస్తారని తెలిపారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని, అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలు జతచేసి దరఖాస్తు సమర్పించాలని ఎంఈఓ సూచించారు.